# Andhra Jyothi

## గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ సిలబస్ ఖరారు

- వెబ్‌సైట్లో పెట్టిన ఏపీపీఎస్సీ
- త్వరలో 750 పోస్టులకు నోటిఫికేషన్

హైదరాబాద్, సెప్టెంబరు 21 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) నిర్వహించే గ్రూప్-2 సర్వీసెస్ స్క్రీనింగ్ టెస్ట్‌కు సిలబస్ ఖరారైంది. గతంలో దీనికి సిలబస్‌ను తయారుచేసినప్పుడు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణకు ప్రభుత్వ అనుమతి రాలేదు. దీంతో అప్పుడు పరీక్ష సిలబస్‌ను మాత్రమే విడుదల చేశారు. తాజాగా స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహణకు సర్కారు అనుమతి ఇవ్వడంతో.. ఉద్యోగార్థులు సిద్ధమయ్యేందుకు వీలుగా ఇప్పుడు సిలబస్‌ను వెబ్‌సైట్లో పెట్టారు. త్వరలో 750 పోస్టులతో ఈ గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదల కానుంది.

### గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్‌కు సిలబస్..

**కరెంట్ అఫైర్స్:** రాజకీయాలు, ఆర్థికశాస్త్రం, సమాజం, శాస్త్ర సాంకేతిక విజ్ఞానం, కళలు, స్పోర్ట్స్, సంస్కృతి, పరిపాలనకు సంబంధించి జాతీయ, అంతర్జాతీయ ప్రాముఖ్య అంశాలు..

**భారత రాజ్యాంగం:** సమాఖ్యవాదం, ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, న్యాయవ్యవస్థ, న్యాయసమీక్ష, స్థానిక ప్రభుత్వాలు, నిర్దేశిక నియమాలు, పార్లమెంటు, శాసనసభలు, కేంద్ర రాష్ట్రాల మధ్య పాలన, శాసన సంబంధాలు, షెడ్యూల్, గిరిజన ప్రాంతాల పాలన తదితర అంశాలు.

**భారత ఆర్థికాభివృద్ధి:** మధ్యయుగంలో భారత ఆర్థిక వ్యవస్థ, స్వాతంత్ర్యానికి పూర్వం భారత ఎకానమీ, స్వతంత్ర భారతంలో అభివృద్ధి ప్రణాళికలు, ఆర్థిక, పారిశ్రామిక విధానాలు, సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ, కేంద్ర రాష్ట్రాల కార్మిక విధానాలు, భారత్‌లో వ్యవసాయం, హరిత విప్లవం పాత్ర, ప్రాంతాలు-జనాభా మధ్య ఆర్థిక వ్యత్యాసాలు.